# పదో తరగతి మ్యాథమెటిక్స్ పేపర్ -1 మోడల్ పేపర్

## పార్ట్ - A & B

**సమయం: 2 గం. 45 ని.** **గరిష్ఠ మార్కులు: 40**

**సూచనలు:**

*1) ఈ ప్రశ్న పత్రంలో పార్ట్ – A, పార్ట్ – B విభాగాలు ఉంటాయి.*

*2) పార్టు – A మూడు సెక్షన్లుగా ఉంటుంది. పార్ట్ – Aకి సమాధాన పత్రంలో, పార్ట్ – Bకి ప్రశ్న పత్రంలో సమాధానాలు రాయాలి.*

*3) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. వ్యాసరూప సమాధాన ప్రశ్నలకు మాత్రమే అంతర్గత ఎంపిక ఉంటుంది.*

*4) మొదటి 15 నిమిషాలు ప్రశ్న పత్రం చదవడానికి, మిగిలిన 2 గం. 30 ని. సమాధానాలు రాయడానికి కేటాయించారు.*

## పార్ట్ - A

### సెక్షన్ - I

**అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

**7 × 1 = 7 మా**

**1.** మొదటి పదం 3 అయిన అంకశ్రేఢిలో $a_n = 4a_{n-1} + 3$, $n > 1$ అయితే, 4వ పదం ఎంత?

**2.** $a_n = 3n^2 - 5$ అనేది అంకశ్రేఢి అవుతుందా? లేదా? నిర్ధారించి సరైన వివరణ రాయండి.

**3.** $2\log 3 + \frac{1}{2}\log 4 - \log 2 = \log x$ అయితే, $x$ విలువ ఎంత?

**4.** A = {5, 6, 7, 8 }, B = {7, 8, 9, 10} అయితే, A – Bని వెన్ చిత్రం ద్వారా చూపండి.

**5.** $P(x) = x^2 - x - 6$ అనే బహుపదికి –3, 2 అనేవి శూన్యాలు అవుతాయో, కాదో సరిచూడండి.

**6.** $a_1x + b_1y + c_1 = 0$, $a_2x + b_2y + c_2 = 0$ అనే సమీకరణాలు ఏ సందర్భంలో అసంగత రేఖీయ సమీకరణాల జత అవుతాయో వివరించండి.

**7.** $\sqrt{3}x^2 + 2\sqrt{2}x - 2\sqrt{3}$ విచక్షిణి కనుగొనండి.

### సెక్షన్ - II

**అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

**6×2=12 మా**

**8.** ఏ గరిష్ఠ సంఖ్యతో 615, 963లను భాగిస్తే శేషం 6 వస్తుంది?

**9.** $f(x) = kx^2 + 2x + 3k$ బహుపది శూన్యాల మొత్తం, శూన్యాల లబ్ధానికి సమానమైతే k విలువ ఎంత?

**10.** ఒక రైలు గంటకి 360 కి.మీ. వేగంతో ప్రయాణిస్తుంది. ఆ రైలు వేగం గంటకు 5 కి.మీ. పెరిగి, రైలు ప్రయాణించే కాలం 1 గంట తగ్గితే, ఆ రైలు వేగం కనుగొనడానికి అవసరమయ్యే సమీకరణం రాయండి.

**11.** A(8, –10), B(7, –3) C(0, P)లతో ఏర్పడే లంబకోణ త్రిభుజంలో $\angle B = 90°$ అయితే P విలువ ఎంత?

**12.** $x + 2y = -1$, $2x - 3y = 12$ జత సమీకరణాలను చరరాశిని తొలగించే పద్ధతి ద్వారా సాధించండి.

**13.** A ={20 కంటే చిన్నవైన ప్రధాన సంఖ్యలు};
B = {10 కంటే చిన్నవైన పూర్ణాంకాలు} అయితే
i) $A \cap B$ ii) $A - (A \cap B)$ విలువలు కనుగొనండి.

### సెక్షన్ - III

**సూచనలు: i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**
**ii) ప్రతి ప్రశ్నకు అంతర్గత వెసులుబాటు ఉంటుంది.**

**4 × 4 = 16 మా**

**14.** యూక్లిడ్ భాగాహార న్యాయం ఉపయోగించి n ఏదైనా ధనపూర్ణ సంఖ్య అయితే $n^3 - n$ అనేది 6తో భాగించబడుతుందని నిరూపించండి.

(లేదా)

$\frac{3\sqrt{2}}{5}$ కరణీయ సంఖ్య అని చూపండి.

**15.** A = {$x$ : $x$ అనేది 3 గుణిజం $x \le 21$};
B = {$x$ : $x$ అనేది 4 గుణిజం $x \le 20$};
C = {$x$ : $x$ అనేది 2 గుణిజం $x \le 16$}
అయితే కింది వాటిని నిరూపించండి.
i) $A - (B \cap C) = (A - B) \cup (A - C)$
ii) $A \cap (B \cup C) = (A \cap B) \cup (A \cap C)$

(లేదా)

వర్గాన్ని పూర్తి చేయడం, వర్గ సమీకరణం సాధించే పద్ధతి ద్వారా $4x^2 + 4\sqrt{3}x + 3 = 0$ సాధించండి.

**16.** త్రిభుజ భుజాల మధ్య బిందువులు (3, 4), (4, 6) (5, 7) అయితే ఆ త్రిభుజ శీర్షాలేవి?

(లేదా)

100, 1000 మధ్య ఉన్న 5 గుణిజాలైన సహజ సంఖ్యల మొత్తం ఎంత?

**17.** $P(x) = x^2 - 2x - 8$ బహుపది రేఖాచిత్రం గీసి, దాని శూన్యాలను కనుగొనండి.

(లేదా)

$3x - 5y = 20$; $6x - 10y = -40$ సమీకరణాలకు రేఖా చిత్రాలను గీసి, సాధించండి.

## పార్ట్ - B

**1.** కింది వాటిలో అంతం కాని ఆవర్తన దశాంశం కానిది ఏది?
A) $\frac{41}{75}$ B) $\frac{100}{81}$ C) $\frac{16}{125}$ D) $\frac{2}{11}$

**2.** $A \subset B$ అయితే, $A \cup (B - A) = $ ?
A) A B) $\varnothing$ C) $\mu$ D) B

**3.** $\log_{\left(\frac{1}{3}\right)}\left(\frac{1}{27}\right)$ విలువ ఎంత?
A) –3 B) $\frac{1}{3}$ C) 1 D) 3

**4.** ΔABCలో A శీర్షం (–4, 2), BC మధ్య బిందువు D(2, 5) అయితే, ΔABC గురుత్వ కేంద్రం ఎంత?
A) (0, 4) B) $\left(-1, \frac{7}{2}\right)$
C) $\left(-2, \frac{7}{3}\right)$ D) (0, 2)

**5.** $2x^2 + kx + 1 = 0$ వర్గ సమీకరణం ఒక మూలం $-\frac{1}{2}$ అయితే k విలువ?
A) 3 B) –3 C) 5 D) –5

**6.** $f(x) = a_0x^n + a_1x^{n-1} + a_2x^{n-2} + \ldots a_n$ అయి, $a_0 + a_1 + a_2 + \ldots a_n = 0$ అయితే, f(x)కు ____ ఒక కారణాంకం?
A) $x + 2$ B) $x - 2$ C) $x - 1$ D) $x + 1$

**7.** 5, 2, –1..... శ్రేఢిలో ఎన్నో పదం –22 అవుతుంది?
A) 9 B) 10 C) 12 D) 14

**8.** $ax^3 + bx^2 + cx + d$ శూన్యాలు $\alpha, \beta, \gamma$ అయితే $\alpha\beta\gamma = $ ?
A) $\frac{-b}{a}$ B) $\frac{c}{a}$ C) $\frac{d}{a}$ D) $\frac{-d}{a}$

**9.** A(–1, –2) B(1, 0) C(–1, 2), (–3, 0) బిందువుతో ఏర్పడే చతుర్భుజం ఏది?
A) చతురస్రం B) దీర్ఘచతురస్రం
C) సమాంతర చతుర్భుజం
D) ట్రెపీజియం

**10.** $5(x - 2) = x + 18$ సమీకరణాన్ని తృప్తిపరిచే $x$ విలువ ఎంత?
A) 5 B) 7 C) 3 D) –7

### పార్ట్ -B సమాధానాలు

1) C 2) D 3) D 4) A 5) A
6) C 7) B 8) D 9) A 10) B

www.sakshieducation.com